


**సుబ్బారావు మొదటి పండక్కి అత్తారింటికి బయలుదేరేడు.**

మొదట రైలు—ఆ తర్వాత బస్సు ఆ పైన ఎడవ—ఆఖరన బండి ఎక్కి అత్తారి ఊరు చేరేసరికి కనుచీకటవుతోంది. గ్రామ సావిటో కూర్చున్న ఊరి పెద్దలు బండిలో సుబ్బారావుని పరీక్షగా చూసేరు. అక్కడ కూర్చున్న కరణంగారు అల్లుడ్ని చూసి "ఇప్పుడేనా రావడం" అని పలకరించాడు.

"అవునండి అన్నాడు సుబ్బారావు బండిలోంచే.

"మా అల్లుడు.... మొన్ననే డాక్టరి అయింది" గర్వంగా చెప్పేడు

"ఇకనే మా శంకరయ్యకి మందుల ఖర్చులేదు" నవ్వేడు మునసబు.

"నేను మందుల డాక్టర్ని కాదండి. తెలుగులో డాకరేట్ తీసుకొన్నాను" వినయంగా జవాబిచ్చేడు సుబ్బారావు

"ఏరేనో. ఇండిషన్ డాటరు కాకుంటే తెలుగు డాటరు మొతంకి డాటరు అంటే

## తెలుగు డాక్టరు



ఎమ్. పేరిందేవి

డాక్టరు కదా" చుబ్బూ చూసి నవ్వేడు మునసబు జనం మునసబుగారి కోసం చిన్నగా నవ్వేరు

"నేను ఇంటికి వెళతానండి" అడిగాడు సుబ్బారావు మావగారిని.

"పద నేనూ వస్తాను" బయలుదేరేడు శంకరయ్య.

దారిపొడుగునా ఊరి రాజకీయాలు. మునసబు ఆగడాలు, అదీ ఇదీ ఆ మావగారు చెబుతూనే వున్నాడు. భార్యని తలుచుకుంటూ నడుస్తున్న కొత్త అల్లుడు ఊ కొడుతూనే ఉన్నాడు.

ఆ రాత్రి పది గంటలకు సుబ్బారావు పెళ్ళాంతో దొరికిన ఏకాంతాన్ని వినియోగించుకోబోతూండగా తలుపు చప్పుడయింది. తలుపు తీసేసరికి....

"ఒకసారి ఇలా రా నాయినా" పిలిచేడు మావగారు.

అల్లుడు బయటకొచ్చేడు.

"మునసబుగారి అబ్బాయికి వొంట్లో బాగలేదు...."

"అరే! మరి డాక్టరుకి చూపించేరా!"

"సమయానికి మందుల వాళ్ళు ఊళ్ళో లేడు నువ్వున్నావు గనక సరిపోయింది. మా కుర్రాడు కడుపునొప్పితో మెలికలు తిరుగుతున్నాడు. ఆడ్నిచూసి ఏ మందో ఇండిసనో ఇయ్" ముందుకొచ్చి చెప్పేడు మునసబు

మునసబు వెనకాల నలుగురు పాలేర్లున్నారు. అందులో ఇద్దరు పదిహేనేళ్ళ కుర్రాడ్ని పట్టుకొని నిలబడ్డారు

"నేను తెలుగులో డాక్టరేట్ని. నేనేం చేస్తాను" అన్నాడు సుబ్బారావు

"చూడబ్బాయి - కుర్రాడు బాధ పడిపోతున్నాడు. నువ్వు డబ్బుగురించి ఇదవక నీ కెంత కావాలో తీసికో."

"మునసబుగారూ నేను తెలుగులో డాక్టరేట్ని. తెలుగులో నేను థీసిస్...." సుబ్బారావు మాట పూర్తి కాలేదు.

"నువ్వు తెలుగు డాక్టరువైతే తెలుగు మందేయి అంతేకాని ఆలస్యం సేసి ఊరుకుంటే అవతల నా కొడుక్కి ఏదైనా అయిందా నిన్ను వదలను" గంభీరంగా చెప్పేడు మునసబు

కరణంగారు అల్లుడికేసి తప్పదన్నట్లు చూశారు. అది మరోలా అర్థం చేసికొన్న మునసబు.

"ఇదిగో కరణం ఆ టక్కులు నా కాడే యకు. నీకూ, నాకూ గొడవలుంటే యేరే సూసుకొందాం. పిల్లాడి ప్రాణం మీదకొచ్చినపుడు ఏసాలేయకండి నేను మంచోణ్ణి కాను. అనక అల్లుడికేం జరిగినా నాను జవాబుదారికాదు."

కళ్ళు ఎర్రచేసి పరివారంకేసి చూసేడు మునసబు. వెంటనే ఇద్దరు మనుష్యులు సుబ్బారావుకు చెరో పక్క నిలబడ్డారు

సుబ్బారావు చుటూ చూసేడు. మావగార్ని అత్తగార్ని. బావమరిదిని. గదిలోనుంచి భయంగా చూస్తున్న భార్యకేసి చూశాడు

"సరే నేను వైద్యం చేస్తాను. కానీ ఆ గదిలో మీరెవరూ ఉండటానికి వీల్లేదు సరేనా" ఖండితంగా అడిగాడు.

"కుర్రాడి కేదేనా అయితే."

"మీరు—మీ మనుష్యులు—ఊరి చివర దెయ్యాల కోట—ఆ ప్రక్కన దొంగ ఊబి వుందిగా" అన్నాడు సుబ్బారావు, అంటూనే ఆ కుర్రాడ్ని, చెయి పుచ్చుకొని గదిలోకి వచ్చేడు. అతని భార్య గదిలోంచి బయట కొచ్చేసింది. సుబ్బారావు తలుపు మూసేశాడు. ఆ కుర్రాడ్ని మంచం మీద పడుకోబెట్టి "ఏం తిన్నావు" అడిగాడు.

"బూరెల్లో పూర్ణం నా కిష్టం" అన్నాడు కాబోయే మునసబు.

సుబ్బారావు పెట్టెవెతికి తన పెట్లో ఎప్పటినుంచో పడివున్న రెండు మాత్రలు మింగించేడు

"నువ్వు కళ్ళు మూసుకొని పడుకో. నీ కడుపు నొప్పికి నేను వైద్యం చేస్తాను పొద్దున్న తగ్గిపోతుంది" చెప్పేడు సుబ్బారావు.

ఆ రాత్రి శివరాత్రి అయిపోయింది సుబ్బారావుకి.

*

ఆ మర్నాడు సాయంత్రం మునసబు అతని పరివారంతో వచ్చి సుబ్బారావుని పొగడి పళ్ళు, మిఠాయిలు తెస్తే తీసుకోక తప్పలేదు సుబ్బారావుకి. కాని ఆ తర్వాత ఏ పండుగకీ, ఏ పబ్బంకీ ఆ తెలుగు డాక్టరు ఆ ఊళ్ళో కాలుపెటే సాహసం మాత్రం చేయలేదు.

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



హస్త ప్రయోగం. అంగము చిన్నదై అవసర కాలమందు అసంతృప్తి. శుక్లనష్టము. నపుంసకత్వము. హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును.

వరిబీజము (బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండ. రండి.

డా॥ దేవర, ఫోన్: 551,
మార్వాడి గుడి వద్ద, తెనాలి.

బ్రాంచి: 24, నార్త్ బోగి రోడ్, మద్రాసు-17